# నిజం తెల్పిన మనస్సు

రచన:
కుమారి శకుంతలారాణి

ప్రియమైన 'మంజుల' గారికి...

మీరు ఆనాడు నిజమేదో, కానిదేదో తెల్సుకో లేక మొండి పట్టుదలతో మన పరిచయాన్ని తెంచుకొని ఉత్తరాలు వ్రాయటం వదరదు అని రైలు స్టేషనులో చెప్పారు. కనీసం మంచి, చెడు ఆలోచించటానికికూడా అవకాశం ఇవ్వక దూరంగా పరుగెత్తుకుపోయారు.

ఈనాడు మీకెందుకో చెప్పాలనిపిస్తుంది కనుక మన రెండు సంవత్సరాల పరిచయ కాలంలో జరిగిన నిజాన్ని మాత్రమే వ్రాయాలనుకుంటున్నాను. వ్రాస్తున్నాను.

మనం మానవులం, ఆపలేని ఆనందంలో దానవులుగా ఊహల్లో తేలిపోయేటప్పుడు మానవులమని గుర్తురాక పోయినా, ఆపుకోలేని దుఃఖంలోనైనా "మానవుల"మనే పరమసత్యం తెల్సుకుంటున్నాం. అందువల్ల మనం అనుకున్నవన్నీ జరగవు.

మనం జరుగుతా యనుకొని భ్రమపడటంలో తప్పులేక పోవచ్చు. జరగాలని కాంక్షించుకోవటంలో అర్థంలేదు. జరగలేదని ఏడ్వటంలో అంతకన్నా అర్థంలేదు. ఈ సత్యాన్ని మన ఇరువురి పరిచయంలో ముందు నేనర్థం చేసుకున్నాను. ఇప్పుడు మీరు అర్థం చేసుకున్నారు.

ఒక వ్యక్తి మరోవ్యక్తిని ప్రేమించటంలో, ప్రేమిస్తున్నప్పుడు రెండో వ్యక్తికూడా ఆ వ్యక్తిని ప్రేమించి, చివరకు లేదన్నట్లు నటించి, తనచేత ఆవ్యక్తి ప్రేమించబడాలనే ఎదుట వ్యక్తి కోర్కెలు నెట్టివేసి, నాకేం తెలియదుపో! అని స్వార్థంతో కళ్లుమూసుకున్నప్పుడు ఆ వ్యక్తి ఎలాంటి పరిస్థితి ఎదుర్కోవలసి వస్తుందో, అతను పడే బాధ ఎలాంటిదో అనుభవంమీద తప్ప కాని తెలియదు.

ఈ అనుభవం కూడ మన ఇరువురిలో ముందు నే ననుభవించాను. తర్వాత మీరనుభవించారు. మీరు ఈ విషయాన్ని కాదన్నా, అవునన్నా, కుద అబద్ధమన్నా, వచ్చి నిజమని మీ మనసుకూ, మీ మనస్సు తెల్సిన నాకు తెల్సు.

ఒకర్ని మరొకరు మోసంచేయటంలో ఉపయోగించే శక్తులు తనొక్కరి సొత్తు అని అనుకోవడం గ్రుడ్డి నమ్మకం. తనుకూడా అవే శక్తులతో మరొకరిచే మోసగించబడినవారు నిజం తెల్సుకుని విడిచే వేడి నిట్టూర్పుల్లో కాని ఆ బాధ అర్థంకాదు.

ఈ అనుభవంకూడా ముందు నేను, ఆ తర్వాత మీ రనుభవించారు.

మీరంటే మొదట్లో నాకు చాల అభిమానం. అంటే మధ్యలో లేదని చివరకు ఉందని కాదు. ఇప్పటికీకూడా! కాకపోతే మిమ్మల్నిగూర్చి ఆలోచిస్తే జాలిమాత్రం కలుగుతుంది, ఎందుకంటే? ఎంత విచిత్రంగా కలసిన మన పరిచయం ఏర్పడి, అతి సన్నిహితంగా ఉంటూ, జాలివేస్తుంది. జీవితం నవలలా, కథలా వుంటుందనుకొని భ్రమించారు. భ్రమించిన దానికి ఫలితాలు మరోసారి చెప్పటం అనవసరం.

మన పరిచయం విడిపోవటానికి అసలు అడ్డురాలేదు, చదువూ, సంస్కారం అడ్డురాలేదు. వచ్చిందల్లా ఒక్కటే అది! మనకున్న మనస్సులోనే ఒకర్ని మరొకరు అర్థం చేసుకోవటం లేకపోవటం మాత్రమే, ఈ బలహీనత తనుదేనని నేనంటాను! కాదు మీదేనని మీరంటారు, ఎవరిదైనా ప్రస్తుత పరిస్థితుల్లో ఘర్షణ అవసరం.

ఎవరిదో ఒకరి బలహీనతవల్ల మనం ఇరువురం విడిపోటం జరిగింది. కాకపోతే మనం సిగ్గుపడాల్సిన విషయం ఒకటుంది. మనకున్న పరిజ్ఞానంలో చదువూ సంస్కారంతోనైనా, జరిగిన పొరపాటును ఎందుకు సరిదిద్దుకోలేకపోయామనే సిగ్గుమాత్రం కలుగక ఇది దిద్దుకోవటానికి ఇరువురూ ఒక అభిప్రాయానికి రావల్సి ఉంటుంది. ఒకరు ఔనన్నదాన్ని మరొకరు కాదనే అభిప్రాయం వుంటే వీలుపడదు కాబట్టి, ఈ పరిస్థితుల్లో సమస్య పరిష్కారానికి ప్రయత్నించికూడా ఫలితం లేక పోవడంవల్ల వదలి వేయటం జరిగింది. అంతకన్నా నేనేం చెయ్యలేక పోవటంవల్ల మాత్రమే! ఇది కేవలం నా ఒక్కడివల్ల మాత్రమే సాధ్యపడటం అనేది జరిగిఉంటే, ఈనాడు నేనిలా వ్రాయాల్సిన అవసరం వచ్చి వుండేది కాదు. అందువల్ల "తప్పు ఎవరిది?" అనే ఒక ఖచ్చితమైన నిర్ణయాన్ని "పలానావారు" బాధ్యులనే సత్యం తెల్సినా ప్రస్తుతం అవి చర్చనీయాంశం కాదు, కాబట్టి వదలివేయటం మంచిది.

ఇప్పుడు మిమ్మల్ని కేవలం పరిచయస్తులుగా ఉంచినా 2 సంవత్సరాలక్రితం అపరిచితులం. మిమ్మల్ని పూర్తిగా అర్థం చేసుకోవటం జరిగింది. నన్ను మీరు అర్థంచేసుకున్నారా! లేదా! అనే సందేహం ప్రస్తుతం అనవసరం. మీలో ప్రతి కదలికకు అర్థం చెప్పగలను. మీరు నడచే నడకలో, మీరు వేయబోయే ప్రతి అడుగులలో మీరు చూసే చూపులో, మీలో దాగిక విచ్చి కోర్కెలకు ప్రతి ఒక్కదాని పర్యవసానం నాకు తెల్సు. "[illegible]

చూస్తూవుండటం తప్ప 'మీకు పని పాట ఏం లేదా?'' అని మీరు ఊహించుకో వచ్చు. మీ ప్రతి కదలికకు అర్థం చెప్పగల స్థితిలో నేనున్నానంటే మీ జీవితంమీద నా ప్రభావం 'ఇది' అని చెప్పటం అనవసరం, ఎలాంటిదో అర్థం చేసుకోగలిగే ఆలోచనా శక్తి ఉంటే అలా చెయ్యండి.

ఇక మీ ముఖం నాకు చూపించటం చేతకాక నన్ను మీరు కేవలం ఊహిస్తూ వుండి ఉంటారు. నా జీవితం మీరు ఊహించబడగలిగేటంత స్థితికి ఇప్పటివరకు రాలేదు, రాదు. రానివ్వకుండ ఉంటానికి ప్రయత్నిస్తాను.

ఆ రోజు విజయవాడ రైల్వే స్టేషన్లో మనం చివరిసారిగా కల్సుకున్నప్పుడు మీరు మొండిగా నా తుది నిర్ణయం "ఇంతే" అన్న రోజున భూమి బద్దలు కాలేదు. లైట్లు ఆరిపోయినట్టులేదు. అద్దం పగిలినట్లులేదు. రెండు కన్నీటి బొట్టు మాత్రం అప్రయత్నంగా జారిపడ్డాయి మీమీద మమకారం వల్లకాదు. మీ మీద ప్రేమాయణం వల్ల అంత కన్నా కాదు. పెంచుకున్న అభిమానాన్ని చేచేతులారా చంపేయాల్సి వస్తుందని వచ్చిందని మాత్రం బాధపడ్డాను.

బహుశ మీ వివాహం అయిన తర్వాతనో, లేక, తర్వాతనో నా వివాహంకూడా జరిగితీరటం జరుగుతుంది. నాకు కాబోయే భార్య చాల అందమైనది. అంతకన్నా మించిన సంస్కారవంతురాలు. బుద్ధివుండి అందంగా లేకపోవటం, అందం వుండి, మరేదో లోపించటం ఇలాంటి విచిత్ర పరిస్థితిలో వున్నవార్ని మాత్రమే ఇప్పటికివరకూ చూచాను కానీ ఆమె నిండు హృదయంతో, మంచి మనస్సుతో, చిరునవ్వుతో వుంటుంది. పెళ్ళి కాక మునుపే ఇలా అతిగా చెప్తున్నానని మీరు ఊహిస్తే అవివేకం అవుతుంది. మనిషి మనిషి తత్వం అర్థం చేసుకోవటం కొద్ది రోజులు మాత్రమే చాలు. ఆమెకొద్ది రోజులు నాతో పరిచయంలో వీటినన్నిటిని ఆమెను ... చూడగలిగాను. మీకన్నా ఎక్కువ చదవలేకపోయిన మీకన్నా సంస్కారవంతురాలు.


చదువున్నంత మాత్రాన సంస్కారం వస్తుందనుకోవటం వెర్రితనం, అయినా నిత్య జీవితంలో అందు. సంస్కారానికున్న ప్రాముఖ్యం చదువు ఉండదు కనుక సంస్కారమే ముఖ్యం కాబట్టి నాకు కాబోయే భార్య ఇలా వుండాలనే నా నిర్ణయాన్ని నా ఊహని ఈనాటికి నిజం చేసుకోబోతున్నాను. కాదు కాదు ఆమె నిజం చేసింది.

ఇలా చెప్పి మిమ్మల్ని నొప్పించాలని మాత్రంకాదు. నే చెప్పదల్చుకున్నదేదో సూటీగానే చెప్తాను. చెప్పలేకపోవటం అనే అలవాటు నాకులేదు కనుక. అలాంటి అలవాటు మా అమ్మా, నాన్నా నేర్పలేదు కనుక. అందువల్ల నేను వ్రాసిన నిజాల్ని చదివి మీరు బాధపడవచ్చు. నిజాన్ని వ్రాయలేక అబద్ధం వ్రాస్తే నేను బాధపడటం జరుగుతుంది.

నిజం చదివి బాధపడే దానికన్నా, అబద్ధం చదివి ఆనందించటంలోనే తృప్తి వుందనుకుంటే మీ ఇష్టం.

బహుశ ఇప్పటికే విసిగి వేసారిపోతూ చదువుతూ వుంటారు. మీకు విసుక్కుంటూ చదవాలనిపించినా నేను వ్రాయవలసింది మరింతకంటే లేదు. ఇప్పటికే మీకు వ్రాయాలనుకున్న దానికన్నా ఎక్కువ వ్రాశానేమో! నేను వ్రాయటం ఎన్ని పేజీలైనా మీరు చదవటం ఎంత సేపైనా అన్నీ కూడా ... లేని నిజాలే!

చక్కని అల్లిక - చిరకాల మన్నిక




వీనస్ నిట్టింగ్ కంపెని
తిరుపూరు (S.I.)

మంజులా! ఇంతటితో వ్రాయటం మానివేద్దామని కలంతీసి ప్రక్కన పెట్టిన మరుక్షణం నా హృదయం మరేదో వ్రాయాలని నన్నొత్తిడి చేస్తుంటే మరో రెండు మాటలు వ్రాయటానికి పూనుకోక తప్పిందికాదు.

మంజులా! మీరంటే నాకేనాడు ద్వేషంలేదు. నాపై అభిమానం పోగొట్టుకున్నంత త్వరలో మీ మీద నేను పోగొట్టుకో లేక పోయాను. ఇప్పటివరకు నేను వ్రాసినది, నేను మిమ్మల్ని బాధపెట్టాలనే ఉద్దేశ్యంతో వ్రాసినది మాత్రం కాదు. గుండెమీద చేయి వేసుకొని ప్రతి ఒక్కటి నిజమే అని మనస్సులో మీ రనుకున్ననాడు నాకదే తృప్తి. అంతకంటే మీనుండి నేనేం కోరను.

మంజులా! జరిగినవన్నీ పీడ కలలని మర్చిపోండి! కొద్ది రోజుల్లోనే మీ జీవితానికొక భాగస్వామిని చేసుకో బోతున్నాడు, క్రొత్త జీవిత ప్రాంగణంలోకి అడుగిడబోతున్నాడు. ఇప్పటివరకిలా మీ జీవితంలో ఎలాంటి పొరపాట్లు, తప్పులు, జరిగినా "అలా కాదు" "ఇలా" అని చెప్పడానికి కనిపెంచిన తల్లి తండ్రులు ప్రక్కనున్నారు. రేపటినుండి కనిపెంచిన తల్లిని, తండ్రిని దూరం చేసుకొని, కొన్ని సంవత్సరాల మమతానుబంధాల్ని తెంచుకొని, క్రొత్త వ్యక్తితో, క్రొత్త జీవితంలోకి దారితీయబోతున్నారు. కొత్త జీవితంలో అమ్మను, నాన్నను కదిలిస్తున్నా మనే బెంగ మాకు, ఇన్నాళ్లు పెంచి ఒకరి చేతిలో పెడుతున్నందుకు వారికీ, బాధ వుండటం సహజం. ఈ బాధలన్నింటిని సమర్దించుకొని వొడిదుడుకులు లేకుండా కొత్త జీవితాన్ని గడపటంలో మనం చదివిన చదువూ, వృద్ధిచెందిన మనస్సు నేర్పుతున్న సంస్కారం, అన్ని ఉపయోగించాల్సి వుంటుంది. అలా జేయగలిగిన్నాడు అటు కన్నవారి పేరూ, భర్త అనురాగం పొందటం కష్టమైనది మాత్రం కాదు.

భార్యాభర్తలు ఒకర్ని మరొకరు సహృదయంతో అర్థం చేసుకున్ననాడు ఎలాంటి సమస్యలకు సమాధానం చెప్పుకోవల్సిన పరిస్థితి ఉత్పన్నం కాదు, ప్రతి విషయాన్ని సహృదయంలో ఆలోచించుకో గలిగిన నాడు దేనికీ తలవంచాల్సిన అవసరం వుండదన్న నగ్న సత్యం అందరకూ తెల్సిందే! కాబట్టి మనోనిగ్రహంతో ఓర్పుతో, క్రొత్త జీవితాన్ని ప్రారంభించి మీ భాగస్వామి అనురాగం, ప్రేమ, ఆప్యాయత, ఎప్పుడూ మీలో దాచుకొని, మీ నూతన వధూవరులు వెయ్యేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకొంటున్నాను.

మీ నూతన వధూవరులకివే నా శుభాకాంక్షలు.

ఇట్లు, నీ క్షేమమ్ము కోరే,

రవి బాబు.

లెటరు పూర్తిగ చదివిన మంజుల కొన్ని నిమిషాలు మౌనం వహించింది. ఆ మౌనంలో వెయ్యి ఆలోచనలు సూదుల్లా హృదయాన్ని కలచి కోసినయ్. రవి వ్రాసినవి నిజాలని తెల్సినా మనిషికి మనస్సుకూ పడే ఘర్షణలో, ఆమెలోని పిరికి తనం ఒడిపోయి, నిజమేనని మనస్ఫూర్తిగా మనస్సులో అనుకోక, ఒప్పుకోక తప్పిందికాదు. నిజమేనని ఒప్పుకున్నంత మాత్రాన నే చెయ్యగలిగింది ఏముందనే శేషప్రశ్న ఆమె మనస్సుని పదే పదే అడుగుతుంది.

ఏదో పోగొట్టుకున్న ననే సత్యం ఒక వైపు, పోగొట్టుకున్నదాన్ని గూర్చి ఆలోచించక సంపాదించుకో బోయే స్థానాన్ని అతి జాగ్రత్తగా కాపాడుకోమని రవిబాబు చెప్పిన నిజం మరో వైపు;

తెల్సుకున్న నిజానికి, ఆమెలో వున్న బలహీనతకూ జరిగిన పోరాటంలో మనస్సే విజయాన్ని సాధించింది.

ఒకనాటి రవిమాట కాదన్నా; ఈ నాటికైన అతను చెప్పిన త్రోవలో నడవక తప్పింది కాదని మనస్సులో అనుకుంది.

రవిబాబు లాంటి మంచి స్నేహితుణ్ణి పోగొట్టుకున్నాననే బాధను అతను చెప్పిన నిజాల్ని నమ్మి కొత్త జీవితంలో ధైర్యం కూడించింది.

